19వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శనివారం 16 ఆగస్టు 2025 పేజీలు : 8

# ఉత్తమ నిఘ అధికారిగా అన్వర్



చురకలు ప్రతినిధి జగిత్యాల ఆగస్టు 15 : ఉత్తమ నిఘాధికారిగా షేక్ అన్వర్ ను రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. తమ విధి నిర్వహణలో చురుకుగా వ్యవహరించడంతో ఆయనను జిల్లా పోలీసు అధికారి ఉత్తమ నిఘా అధికారిగా ఎంపిక చేశారు. దీంతో శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో 15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ గ్రౌండ్ లో ఆయనకు పత్రాన్ని అందజేశారు. ఆయనకు ఉత్తమ ఉగాదిగారిగా ఎంపిక కావడం పట్ల ఆయన బంధుమిత్రులు కుటుంబ సభ్యులు హర్షణ వ్యక్తం చేశారు.

# అమరుల త్యాగాల ఫలమే నేటి స్వాతంత్ర్యం

- అమరుల ఆశయ సాధనకు కృషి చేస్తున్నాం
- జగిత్యాల జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతాం
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- జగిత్యాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 15** : అమరుల త్యాగాల ఫలమే నేటి స్వాతంత్ర్యమని, అమరుల ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని, జగిత్యాల జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన వేడుకల్లో రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, అహింసే అస్త్రంగా మహాసంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసిందన్నారు. స్వాతంత్ర్య అనంతరం 70 ఏళ్లుగా పిడిఎస్ వ్యవస్థ పేదలకు ఆహార భద్రత భరోసా ఇస్తుందని, అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాది ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీని ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. జూలై 14 నుండి పేద ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక



అయిన రేషన్కార్డుల పంపిణీని ప్రారంభించామన్నారు. రైతులను రుణవిముక్తులను చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేల 616 కోట్లతో రైతు రుణమాఫీ అమలు చేశామన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ. 12 వేల పెట్టుబడి సాయం అందిస్తున్నామని, వ్యవసాయానికి





ఉచిత విద్యుత్ భాగంగా 29లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, రూ.16,691 కోట్ల సబ్సిడిని విద్యుత్ సంస్థలకు చెల్లిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి విడతగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, దీనికి రూ.22,500 కోట్ల వెచ్చించామన్నారు. స్థానిక సంస్థల్లో, విద్య, ఉద్యోగాల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును ఈ ఏడాది మార్చి 17న రాష్ట్ర శాసనసభ ఆమోదించిందన్నారు. నిరుపేదలకు వైద్యం మెరుగైన అందించడానికి ఆరోగ్యశ్రీ పరిధిని రూ.5లక్షల నుండి రూ.10లక్షలకు పెంచామన్నారు. తెలంగాణలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు పెండింగ్ ప్రాజెక్టులను లక్ష్యాలను నిర్దేశించుకొని పూర్తి చేస్తున్నామన్నారు. జిల్లాలో ఇందిరా మహిళా శక్తి ద్వారా 461 యూనిట్లకు రూ.10కోట్ల 21 లక్షలను మంజూరు చేశామని, 53 మహిళ సంఘాల గ్రూప్లకు రూ.9 కోట్ల 14 లక్షలను కేటాయించామని, 226 స్వయం సహాయక సంఘాలకు రూ.31 కోట్ల 70 లక్షల బ్యాంకు లింకేజి రుణాలను మంజూరు చేశామన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఇప్పటి వరకు రూ.5 కోట్ల 1 లక్ష 68 వేల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకున్నారన్నారు. ఉచిత విద్యుత్ పథకంలో భాగంగా జిల్లాలో 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే వినియోగదారులకు రూ.117 కోట్ల 47 లక్షల సబ్సిడిని

2లో

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంస పత్రాలు పంపిణీ
- లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 15 :** దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా క్యాంప్ ఆఫీస్, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని మైదానంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య వేడుకలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఉత్తమ సేవలు అందించిన అధికారులు,

2లో

# దేశ సేవకు పునరంకితం కావాలి

- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 15 :** దేశ సేవకు పునరంకితం కావాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ముందుగా ఎస్పీ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ జాతీయ జెండావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలందరికీ, అధికారులకు, సిబ్బందికి ముందుగా 79 వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ ఒక్కరూ దేశసేవకు పునరంకితం కావాలన్నారు. స్వాతంత్ర పోరాటాన్ని గుర్తు చేసుకోవడం, భారతదేశానికి స్వేచ్ఛ కల్పించిన త్యాగధనులను స్మరించుకోడం మనందరి బాధ్యత అన్నారు.పోలీసు అధికారులు జాతి సమగ్రత,సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేయాలన్నారు.ఎందరో మహానుభావులు త్యాగఫలమే ఈరోజు మనందరం స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు.మహానుభావుల త్యాగాలను నిరంతరం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు.

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పోలీస్ స్టాల్ ప్రదర్శన..**

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లో పోలీస్ శాఖ వారిచే ఏర్పాటు చేయబడిన స్టాల్, డాగ్ స్క్వాడ్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ యొక్క స్టాల్ లో పోలీస్ వ్యవస్థ పనితీరు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఉపయోగించే అధునాతన సాధనాలు,పోలీస్ శాఖ అవలంబిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, సైబర్ క్రైమ్, షీ టీమ్స్, ఫ్రింగర్ ప్రింట్,కమ్యూనికేషన్, బాబ్ డిస్పోసల్ టీమ్, ఆయుధాల గ్యాలరీ,డాగ్

2లో

## కోరుట్ల మైనార్టీ స్కూల్ & జూనియర్ కళాశాలలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు 15 :** కోరుట్ల మైనార్టీ స్కూల్ జూనియర్ కళాశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శంకర్ ఆధ్వర్యంలో కోరుట్ల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.డి.రిజ్వాన్ పాషా,ఎం.డి.హాఫిజ్ ముజాహీద్ చేతుల మీదుగా విద్యార్థులకు ఫస్ట్,సెకండ్ మెడల్ బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి. శంకర్, స్కూల్ కోఆర్డినేటర్ నరేష్,ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు ఖాజా మోహినుద్దీన్, ఆర్ట్ ఉపాధ్యాయుడు హమీద్, అభిద్,పి.ఈ.టి రాజేష్,యువజన కాంగ్రెస్ సభ్యులు సలాం, నవీద్, నజీబ్, భారీ, షాహిద్, ఖాదర్ పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, ఆగస్టు 15 :** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం మెట్ పల్లి ప్రెస్ క్లబ్ (టీయూడబ్ల్యూజే హెచ్ 143 ) ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అధ్యక్షులు లక్కం మల్లేష్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాటం నాగరాజు, జిల్లా జాయింట్ సెక్రెటరీ బెజ్జారపు నవీన్, మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పుల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బండారి శివకుమార్, కోశాధికారి దురిశెట్టి హరీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రత్నాకర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి కోరుకంటి విజయకుమార్, జిల్లా నాయకులు ముదాం శ్రీనివాస్,స్మరణ్ బాబు,నాయకులు స్వరూప్ పాల్గొన్నారు.

## టిఎన్జిఒ భవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 15 :** జగిత్యాల టిఎన్జిఒ జిల్లా శాఖ కార్యాలయంలో శుక్రవారం టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి అధ్యక్షతన 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ, జిల్లా ప్రజలకు, ఉద్యోగులకు, అధికారులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎం.డి. వకీల్, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, టీఎన్జీఒ జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి, రూరల్ తహసీల్దార్ అరుణ్, సంఘ నాయకులు మహమూద్, సాహెద్ బాబు, రవి చంద్ర, రాజేందర్, రవి కుమార్, రాజేశం, సుగుణాకర్, ప్రమోద్, శైలజ, శ్రావణి, శ్రీనివాస్, హన్మంత రెడ్డి, విశ్వనాధం, ప్రకాష్, యాకూబ్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు అరుణ, నారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాల ఫలమే నేటి స్వాతంత్ర్యం



**మొదటి పేజీ తరువాయి...**విద్యుత్ సంస్థలకు చెల్లించామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా జిల్లా 10వేల 659 ఇండ్లను మంజూరు చేశామని, ఇప్పటికే 5667 లబ్ధిదారులు తమ నిర్మాణాలను ప్రారంభించారన్నారు. భూభారతి సదస్సుల్లో భాగంగా జిల్లాలో 25,672 మంది రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించి భూభారతి పోర్టల్ ద్వారా 1472 అర్జీలను పరిష్కరించామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 37943 నూతన రేషన్కార్డులను జారీ చేశామని, పాత రేషన్కార్డుల్లో 72459 మంది కుటుంబ సభ్యులను కొత్తగా చేర్చామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా 11.12లక్షల పని దినాలను కల్పించి రూ.32కోట్ల 19లక్షల ఉపాధి కూలీలకు పనులు కల్పించామన్నారు.సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచుతామన్నారు. అనంతరం వివిధ శాఖల్లో ఉత్తమ సేవలందించిన అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లతో కలసి ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, మాజీ మంత్రి జీవన్రెడ్డి, అదనపు కలెక్టర్ బిఎస్. లత, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి చూపు సజీవం

**- అనారోగ్యంతో గజ్జెల్లి రాములు మృతి**
**- నేత్రదానం చేసిన కుటుంబం**
**- అభినందించిన సదాశయ, లయన్స్ క్లబ్ ప్రతినిధులు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 15 :** ఆయన మరణించినా.. చూపు మాత్రం సజీవంగానే ఉంది. మరో ఇద్దరి దేహంలో ఆయన నేత్రాలు ఈ లోకాన్ని చూస్తూనే ఉన్నాయి. నేత్ర దానంతో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించారు నేత్రదాత కుటుంబం. గోదావరిఖని లక్ష్మీ నగర్ కు చెందిన గజ్జెల్లి రాములు (90) అనే సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు.మృతుని నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి చూపు వస్తుందని మృతుని కుమారుడు, అడ్వకేట్, మహాలక్ష్మి బుక్ స్టాల్ నిర్వాహకుడు గజ్జెల్లి వెంకటేశ్వర్లు - చంద్రకళకు, సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు అవగాహన కల్పించారు. స్పందించిన వెంకటేశ్వర్లు తన అక్క, బావ విమలక్క - రవీందర్ ద్వారా కుటుంబ సభ్యులను ఒప్పించి నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి వాసు ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ సతీష్ కుమార్ సహకారంతో మృతిని కార్నియాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన మృతుని భార్య యశోద, కుమారులు, కోడళ్ళు శ్రీనివాస్ - రమాదేవి, వెంకటేశ్వర్లు - చంద్రకళ, కోడలు రాజకుమారి, కూతురు, అల్లుడు ముడతనపల్లి విమలక్క రవీందర్, మనమండ్లు, మనమరాళ్లు రాజేంద్రప్రసాద్, శివ కుమార్,శశికాంత్,మమత, పల్లవి, రమ్య, కావ్య అంగీకారం తెలుపడంపట్ల సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, మగువ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షురాలు శశికళ, మున్సిపల్ మాజీ ఛైర్మెన్ తానిపర్తి గోపాల్ రావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లప్ప, కార్యదర్శి సారయ్య, కోశాధికారి రాజేందర్, రీజనల్ ఛైర్మెన్ కజాంపురం రాజేందర్ అభినందించారు.రాములు అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





మొదటి పేజీ తరువాయి...

సిబ్బందికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ఎస్పీ మహేష్ బి గితే తదితరులు ప్రశంసా పత్రాలు పంపిణీ చేసి, అభినందించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.

**లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ**

జిల్లాలోని 495 మంది ముస్లిం మహిళలు, ఏడుగురు క్రిస్టియన్ మహిళలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు కలిసి పంపిణీ చేశారు.

## దేశ సేవకు పునరంకితం కావాలి

**మొదటి పేజీ తరువాయి...** స్వ్కాడ్,మొదలగు వాటి పై సవివరంగా తెలియజేసేందుకు ఏర్పాటుచేసిన స్టాల్స్‌ల ప్రదర్శన అందరిని ఆకర్షించింది.ఈ కార్యక్రమం లో ఎస్బి డిఎస్పి వెంకటరమణ, సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ,మెట్పల్లి డిఎస్పి రాములు, డీసీఆర్బీ ,ఎస్బి,ఐటీ కోర్ ,ఫింగర్ ప్రింట్స్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్ ,ఆరిఫ్ అలీ ఖాన్ , రఫిక్ ఖాన్ ,శ్రీధర్ రిజర్వు ఇన్స్పెక్టర్లు, కిరణ్ కుమార్ , వేణు, సైదులు మరియు రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్ లు, డీపీవో కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల సామూహిక పూజలు



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 15 :** శ్రావణమాసం సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానమునకు అనుబంధ దేవాలయమైన శ్రీ రామ లింగేశ్వర స్వామి వారి దేవ స్థానంలో దేవస్థానం పక్షాన స్థానిక మహిళలు భక్తులచే లక్ష్మీ అష్టోత్తరం, దుర్గా అష్టోత్తరం తొ సామూహిక కుంకుమార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి హారతి మంత్రపుష్పం కార్యక్రమాల అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేసారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్య నిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్ వేదపండితులు ప్రవీణ్ కుమార్‌శర్మ , సూపరింటెండెంట్ కిరణ్ , సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్, అర్చకులు బొజ్జ రాజగోపాల్ , ద్యావళ్ల సాయికుమార్ ,ద్యావల్ల విశ్వనాథ శర్మ , దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు రాపర్తి సాయికిరణ్ సంబెట తిరుపతి మరియు దేవస్థానం సిబ్బంది అర్చకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రావణ శుక్రవార వేడుకలు

**-భక్తి శ్రద్ధలతో నోములు, వ్రతాలు**



**రామ కిష్టయ్య సంగన భట్ల...**

సనాతన సాంప్రదాయాల వారసత్వ నేపథ్యం కలిగిన ప్రాచీన పుణ్య క్షేత్ర మైన ధర్మపురిలో నిర్వహిస్తున్న శ్రావణ మాసోత్సవాల నేపథ్యంలో, నాలుగవ శు క్రవారం సందర్భంగా అత్యధిక సంఖ్యాకులైన భక్తులు,యాత్రికులు గోదావరి స్నానాలకై తండోప తండాలు గా తరలి వచ్చారు. ఇటీవలి కాలంలో భక్తుల రద్దీ పెరుగుతున్న క్రమంలో, శ్రావణ మాసపు శుక్రవారం పర్వదినం నాడు ఉదయాత్పూర్వం నుండే పిల్లా పాపలతో, గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి, మహా సంకల్పాది పూజలొనరించి,గోదావరి మాతను అర్చించారు.జీవనదియైన గోదావరి తమను ఎల్ల వేళలా కరుణించి, కాపా డాలని భక్తి ప్రపత్తులతో అర్థించారు. పర్వకాలంలో మహిళలు పెద్దసంఖ్యలో ముత్తయిదువులకు వాయినాలను సమర్పించుకున్నారు.మహా సంకల్పాలు, దాన ధర్మాది సత్కర్మలను ఆచరించారు. అధిక సంఖ్యలో భక్తులు సనాతన ఆచారంలో భాగంగా గోదావరి తీరంలో,కోడి,మేకలలాంటి జంతు బలులతో,మొక్కులు తీర్చుకున్నారు. నదివద్దే వంటలు చేసుకుని మాతకు నైవేద్యాలు సమర్పించి భుజించారు. గోదావరి పౌరోహితుల ఆధ్వర్యంలో తమ గోత్ర నామాదులతో ప్రత్యేక పూజలు, మహా సంకల్పా దులను వేదోక్త సాంప్రదాయా చరణ ప్రకారం ఆచరించారు. అనంతరం దైవ దర్శనాల కొరకు ప్రధానాలయాలకు వెళ్ళి దైవ దర్శనాలు చేసుకుని ప్రత్యేక గోత్రనామ యుక్త పూజలను గావించుకున్నారు. శు క్రవారం సంబరాలలో అంబర చుంబిత భక్తి భావంతో భాగస్వాములై, గోదావరి స్నానాదులతో పునీతులు కావడానికి క్షేత్రానికి రాష్ట్రేతర ప్రాంతాల నుండి సైతం శ్రమకోర్చి అరుదెంచిన భక్తులు వివిధ ఆల యాలముందు బారులుతీరి దర్శనాలను చేసుకుని మొక్కులు చెల్లించు కున్నారు. ఈసందర్భంగా దేవస్థానం లోని ప్రధానాల యాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు గావించారు.శ్రావణ మాస శుక్రవారాన్ని పురస్కరించుకుని, శ్రీవేంకటేశ్వర ఆలయంలో లక్ష్మీ హెూమాలను, లక్ష్మీసూక్త హవనాలను, శ్రీవేంకటేశ్వర, యోగానంద,ఉగ్ర నరసింహ ఆలయాల లో మహా క్షీరాభిషకాలు,శ్రీరామ లింగేశ్వర ఆలయంలో దేవస్థానం ఎసి, ఈఓ శ్రీనివాస్,జక్కు రవీందర్ నేతృత్వం లోని ధర్మకర్తల ఆధ్వర్యంలో, వేదపండి తులు, అర్చక పురోహితులు బొజ్జా సంతోషశర్మ,సంపత్ కుమార శర్మ, రాజగోపాల్ శర్మ,పాలెపు ప్రవీణ్ శర్మ, అర్చకుల ఆధ్వర్యంలో,కమిటీ పర్యవేక్షణ లో ప్రత్యేక సాంప్రదాయక కార్యక్రమా లను, కుంకుమార్చన నిర్వహించారు.

**భక్తుల శ్రావణ గోదావరి స్నానాలు**

శివకేశవుల నిలయమైన ధర్మపురి క్షేత్రంలో శ్రావణ మాస పర్వదిన వేడు కల క్రమంలో శుక్రవారం అశేష భక్తు లు పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించారు.సనాతన సాంప్రదాయాచరణ ప్రకారం శ్రావణ మాసోత్సవ స్నానాలకై సుదూర ప్రాంతాలనుండి,శుక్రవారం ఉదయా త్పూర్వం నుండే ఏతెంచిన అధిక సంఖ్యాకులైన భక్తులు పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి, వివిధ దేవాలయాలలో దైవ దర్శనాలు చేసుకు న్నారు.గోదావరీ తీరాన వెలసిన మహాలక్ష్మీ మందిరాన కొరిడే గుండయ్యశర్మ,నరహరి శర్మ, బాలకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషెక, పూజాదులను సామూహిక కుంకు మార్చన,లలితా సహస్ర నామ పారాయణం,నిర్వహించారు.అలాగే శ్రీ సంతోషి మాత ఆలయంలో సంతోషి మాత వ్రత ప్రారంభ, ఉద్వాసన కార్యక్ర మాలను మధ్వాచారి రాధిక ఆధ్వర్యంలో భక్తజన సమక్షంలో నిర్వహించారు. క్షేత్రంలోని శ్రీయోగానంద, ఉగ్ర నారసింహ, శ్రీవేంకటేశ్వర, ఆంజనేయ, శ్రీరామలింగే శ్వర, అక్కపెల్లి రాజేశ్వర ఆలయాలలో, వాడవాడలలో గల శివ పంచాయతనాల యందు సాంప్రదాయ వేదోక్తరీతిలో కన్నుల పండువగా, భక్తి ప్రపత్తులతో ప్రత్యేక పూజలు, అర్చనలు గావించారు.

# భారాసా పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి ఎండపల్లి ఆగస్టు 15 :** స్వాతంత్ర్య దినోత్సవ పండగ పురస్కరించుకొని ఎండపల్లి మండల కేంద్రం వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సింహాచలం జగన్ ఆధ్వర్యం లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వీట్లు పంచారు అనంతరం జగన్ మాట్లాడుతూ..స్వాతంత్ర్య దినోత్సవం.. ఆంగ్లేయుల పాలన నుంచి భారతదేశం విముక్తి పొందిన రోజు ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే మనకు స్వాతంత్రం అని కులమతాలకతీతంగా దేశం మొత్తం కలిసి గొప్ప సంబురంగా చేసుకునే పండుగ ఇది ఇప్పుడు దేశం మొత్తం 79వ స్వాతంత్ర్యదినోత్సవాన్ని జరుపుకుంటున్న రోజు అని అన్నారు. ఏఎంసీ మాజీ చేర్మన్ ఏలేటి కృష్ణారెడ్డి ఎండపల్లి మాజీ సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ రియాజ్ నాయకులు మారం జగన్మో హన్‌రెడ్డి ముక్తి చందు పడిదం వెంకటేష్ మేకల రాజేశం మెరుగు జానీ గాదం భాస్కర్ వనం రమణ ఉప్పు రాజయ్య బైకని రవి ప్రణీత్ రెడ్డి భూరగడ్డ మౌనిక రాజశేఖర్ గంగాధరి రాజేశం బత్తిని రవి సంపతి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు పొందిన అశోక్



**చురకలు విలేఖరి,జగిత్యాల ఆగస్టు 15 :** స్థానిక ఎస్‌కేఎన్‌ఆర్ గవర్నమెంట్ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య అరిగెల అశోక్ నేడు 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు అందుకున్నారు.జగిత్యాలలో పేరేడ్ మైదానంలో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకలలో అరిగెళ్ల అశోక్ ఉన్నత విద్యలో అందించిన సేవలు గాను,కళాశాల విద్యాశాఖ అధికారులుకు సహకారం అందిస్తూ,వారి సూచనలు పాటిస్తూ జగిత్యాల జిల్లాలో ఉన్నత విద్యా శాఖలో నాణ్యతను పొందించారు.అలాగే విద్యార్థుల సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ ముందుండేవారు.ఈ సంవత్సరం ఎస్ కె ఎన్ ఆర్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించారు.అలాగే ప్రథమ సంవత్సరంలో ఎక్కువ మంది విద్యార్థులు చేరే విధంగా కృషి చేశారు.ఉత్తమ ప్రిన్సిపాల్ మరియు ఉత్తమ అధ్యాపకుడి అవార్డు పొందారు.జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్,ఎస్పీ అశోక్‌లు ప్రిన్సిపాల్‌ను అభినం దించారు ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు ఏ శ్రీనివాస్, లెఫ్టినెంట్ పి రాజు,సాయి మధుకర్, అంకం గోవర్ధన్, కే శ్రీనివాస్, కవిత ,రజిత బోధనేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు ప్రిన్సిపాల్ ను అభినందించారు.

# కోర్టు కాంప్లెక్స్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**చురకలు విలేకరి, మెట్‌పల్లి, ఆగస్టు 15 :** మెట్ పల్లి కోర్టు కాంప్లెక్స్ లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు పతాకాన్ని ఆవిష్కరిం చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగనీయుల కృషి ఫలితంగా ఈనాడు మనం స్వాతంత్ర్య ఫలాల్ని అనుభవిస్తున్నా మన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటిల్లో గెలుపొందిన విజేతలకు ఆయన బహుమతుల్ని అందజేశారు. ఈ వేడుకల్లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, జాయింట్ కార్యదర్శి గజేల్లి రామదాసు, క్రీడా కార్యదర్శి బిగుర్ల శంకర్, ఈసి కార్యవర్గ సభ్యులు, బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



**చురకలు ప్రతినిధి మెట్‌పల్లి ఆగస్ట్ 15 :** ఈరోజు 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని పలు ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొనీ జాతీయ జెండాలను ఆవిష్కరించిన అధికారులు,నాయకులు కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖలో ఉద్యోగికి ఉత్తమ ఉద్యోగి అవార్డు




**చురకలు విలేకరి, బీర్‌పూర్ ఆగస్టు 15 :** బీర్ పూర్ మండల విద్యుత్ శాఖల ఉత్తమ సేవలు అందించిన సతీష్. ప్రజల మన్ననతో ఉన్నత అదికారులు గుర్తించి.విద్యుత్‌శాఖలో ఉత్తమ ఉద్యోగిగా బీర్‌పూర్ లైన్మెన్ సతీష్‌కు జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ SE సుదర్శన్ గారి చేతుల మీదుగా ప్రశంస పత్రం తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, సహెూద్యోగులు లైన్మెన్ సతీష్ ని అభినందించారు. ఈ సంద ర్భంగా సతీష్ మాట్లాడుతు ఇప్పటివరకు తను విద్యుత్ శాఖలో విధులు నిర్వర్తిస్తు పలు అవార్డ్స్ తీసుకున్న అట్టి విజయం ప్రజల వలన వచ్చిందని నాకు ప్రతి మండలం లో నాకు సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తు నా తోటి ఉద్యోగులకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.

# తిమ్మాపూర్ పిఎసిఎస్ చైర్మన్‌కు సన్మానం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆగష్టు (15) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని తిమ్మపూర్ సహకారసంఘం చైర్మన్ బస శ్రావణ్ ను కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గం ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు శుక్రవారం సన్మాణించారు. ప్రభుత్వం సహకార సంఘాల చైర్మన్ల పదవి కాలం పొడగించిన నేపథ్యంలో అభినందిస్తు స్వీట్లు తినిపించి,శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, నాయకులు దూదిగాం గంగాధర్, పన్నాల మాధవ రెడ్డి, భాస్కర్ రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**-ఇబ్రహింపట్నం విధ్యుత్ శాఖ ఇంజనీర్ సతిష్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆగష్టు (15) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంకేంద్రం లోని 33/11 విధ్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విధ్యుత్ మరమ్మతుల నేపథ్యంలో విధ్యుత్ అంతరాయం కలుతుదని ఇబ్రహింపట్నం ఎఇ సతిష్ శు క్రవారం తెలిపారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విధ్యుత్ నిలిపివేయడం జరుగుతుంది.కావున సబిస్టెషన్ పరిదిలోని వినియోగదారులు,రైతులు సహకరించాలని ఎఇ పెర్కోన్నారు.

# కోరుట్లలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల ఆగస్టు 15 :** కోరుట్ల పట్టణంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. వివిధ ప్రభుత్వ, రాజకీయ, సామాజిక సంస్థల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.

**జెండా ఆవిష్కరణ చేసిన ప్రముఖులు**


కోరుట్ల రెవెన్యూ డివిజన్ కార్యాలయం – ఆర్డీఓ జివాకర్ రెడ్డి,తహసిల్ కార్యాలయం – తహసిల్దార్ కృష్ణ చైతన్య,పోలీస్ స్టేషన్ – సిఐ సురేష్ బాబు,మున్సిపల్ కార్యాలయం – కమిషనర్ గుండా రవీందర్ గౌడ్,ఎంఈఓ కార్యాలయం – విద్యాధికారి గంగుల నరేష్,టీయూవ్ (ఐజెయూ) ప్రెస్ క్లబ్ – కోరుట్ల ప్రెస్ క్లబ్ – నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు,ఎంపీడీవో కార్యాలయం – అధికారి రామకృష్ణ, టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం –జగిత్యాల జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల – ప్రిన్సిపాల్ ఇమ్రాన్ ఖాన్వివిధ కుల, యువజన సంఘాలు, మస్జిద్ కమిటీలు కూడా స్వాతంత్ర దినోత్సవ పండుగ సందర్భంగా 79 జాతీయ జెండాలు ఎగురవేశారు.స్వాతంత్ర్యం –త్యాగ ఫలం ఈ సందర్భంగా ప్రసంగించిన నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు సత్యం, అహింస, త్యాగం, ఏకతా సిద్ధాంతాలను ఆయుధాలుగా ఎత్తుకొని పోరాడారని, ఆ త్యాగఫలమే మనకు లభించిన స్వాతంత్ర్యం అని గుర్తు చేశారు.స్వాతంత్ర్యం కాపాడే బాధ్యత ప్రతి పౌరుడిదని, దానిని సుస్థిరం చేసేందుకు కృషి చేయాలని, స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలు, కళాశాలల్లో దేశభక్తి గీతాలు, జాతీయ ఐక్యత, సామాజిక చైతన్యం పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు."మనం అందరం కులం, మతం, పార్టీ తేడాలు మరిచి దేశం కోసం, అభివృద్ధి కోసం, సోదరభావం కోసం కలిసికట్టుగా ముందుకు సాగుదాం" అని వారు పిలుపునిచ్చారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 15 :** ధర్మపురి పట్టణ కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలో వివిధ కూడలిలో కుల సంఘాల ఆధ్వర్యంలో మరియు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయంలో త్రివర్ణ పతాకం ఎగురవేసి జండా వందనం చేశారు. ధర్మపురి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ,మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్,తహసిల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ శ్రీనివాస్,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పత్తి రవీందర్, ధర్మపురి పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ రాం నర్సింహారెడ్డి,సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి,జైన సింగిల్ విండో లో చైర్మన్ సౌళ్ల నరేష్,మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో ఎక్సైజ్ సీఐ మహేందర్ సింగ్ ఠాకూర్, అటవీశాఖ కార్యాలయంలో శ్రీనాథ్ మండల విద్యా వనరుల కార్యాలయంలో ఎంఈఓ సీతాలక్ష్మి బిజెపి ఆధ్వర్యంలో గాజు భాస్కర్, బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆకుల రాజేష్, ఆర్ఎంపి పి.ఎం.పి భవనంలో అధ్యక్షుడు వేముల నరేష్ పద్మశాలి కుల సంఘం భవనంలో అధ్యక్షుడు కొంక సుధీర్ కుమార్ మున్నూరు కాపు సంఘంలో అధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేష్,పటేల్ విగ్రహం వద్ద దొనకొండ నరేష్, వివిధ కూడలిలో త్రివర్ణ పతాకం ఎగరవేసి జెండా వందనం చేశారు.

# వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



**రామ కిష్టయ్య సంగన భట్ల...**

సనాతత సాంప్రదాయాల సిరియైన ధర్మపురి క్షేత్రంలో శ్రీకృష్ణ జయంతి ఉత్సవ వేడుకలు స్మార్త సంప్రదాయం రీతిలో జరిగాయి. జగద్రక్షకుడైన శ్రీకృష్ణునికి స్వాగతోపచారాలు చేయడం తొమ్మిది రోజుల వేడుకలుగా ఆచరించడం పరిపాటి. శ్రీకృష్ణ భగవానుడు ద్వాపర కలియుగ సంధికాలంలో శ్రావణ మాసం బహుళ పక్షంలో రోహిణీ నక్షత్రంతో కూడిన అష్టమినాడు రెండు యామముల రాత్రి సమయాన కంసుని కారాగారంలో దేవకికి 8వ గర్భంగా మేనమామ గండాన జన్మించాడు. యోగీశ్వరుడు, రాజకీయ దురంధరుడు, పరమాత్ముడు, గీతా ప్రవక్త శ్రీకృష్ణునికి శ్రావణ కృష్ణ పక్ష ప్రతిపద నుండి గర్భ నవరాత్రులు నిర్వహించడం కొన్న చోట్ల పరిపాటిగా మారింది. ధర్మపురి క్షేత్రంలో శతాబ్దాల కాలం నుండే పణతుల అన్నదాన సత్రం నిర్వ హించ బడుతున్నది. క్రీ.శ. 1350 ప్రాంతంలో రామ గిరి దుర్గాధిపతి గురజాల ముప్ప భూపతి మంత్రి కేసన ధర్మపురిలో అన్నసత్రం ప్రారంభించారని మడికి సింగన పద్మపురాణం 10 అశ్వాసం 40వ పద్యం ద్వారా తెలుస్తున్నది. ఇది బ్రాహ్మణ అన్న పత్రం. సత్రం యజమానియైన పణతుల నారాయణ క్రీ.శ. 1808 లో నేటి ఉగ్ర నరసింహాలయ నిర్మాణం గావించారు. పణతుల వారి సత్రం గత కాలంలో వేద, వేదాంగాగమాది శాస్త్రాలు, సంస్కృతాధ్యయనాలు చేసేందుకు ధర్మపురిలో ఉన్న, సంచారార్థం విచ్చేసిన విప్రులకు కొందరికి వసతి, అందరికీ రెండు పూటలా భోజన సౌకర్యాలు కల్పిస్తూ వచ్చింది. పణతుల వంశజుల ఆధ్వర్యంలో, అన్నదమ్ముల వంతుల వారిగా, నేటికి అన్నసత్రం కొనసాగుతూ, ఉచిత రీతిన విప్రులకు భోజనం పెడుతున్నారు.ఈ క్రమంలో పణతుల శంకర్ శర్మ గృహంలో, వెంకట రమణ శర్మ, వేణుగోపాల్ శర్మ, శ్రీధర్, దీక్షిత్ మార్గదర్శకత్వంలో, పాడ్యమి నుండి వారం రోజులుగా నిర్వహించిన నవరాత్రి వేడుకలకు వేద పండితుల మంత్ర జాగరణతో ముగింపు, కృష్ణ జన్మాష్టమి సంబంధ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ధర్మపురి కోర్టులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 15 :** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ధర్మపురి పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టులో న్యాయమూర్తి వై.జానకి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపిపి బి.రాజేష్,ఎజిపి ఇమ్మడి శ్రీనివాస్, ధర్మపురి బార్ అసోసియేషన్ అధ్యక్షులు అలుక వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి మామిడాల శ్రీకాంత్ కుమార్, సీనియర్ న్యాయవాదులు గడ్డం సత్యనారాయణ రెడ్డి ,అప్పల నిరంజన్ రౌతు రాజేష్, బందెల రమేష్, రామడుగు రాజేష్ ,గూడజితేందర్ రెడ్డి, జాజాల రమేష్ సుంకే రాజు, కస్తూరి శరత్ కుమార్, కలమడుగు కీర్తి , మరియు పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది కేరళ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి, ఎండపల్లి, ఆగస్టు 15 :** ఎండపల్లి మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయం లో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పథకం ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం,గ్రామపంచాయితీలో ఎమ్మార్వో అనిల్ కుమార్, ఎంపీడీఓ కార్యాలయం లో నరేష్ కుమార్ జెండా ఆవిష్కరణ చేసి స్వీట్లు పంచి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది,మండల ప్రజాప్రతినిధులు, విద్యార్థులు,గ్రామప్రజాలు పాల్గొన్నారు.

## కళ్యాణి పాఠశాలలో ఘనంగా 79 వ స్వాతంత్రదినోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, ఆగస్ట్ 15 :** బుగ్గారం మండల కేంద్రంలోని కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా కరెస్పాండంట్ ఎం.డి అబ్దుల్ రహమాన్ జాతీయ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం స్వతంత్ర సమరయోధుల త్యాగాలు వారి పోరాటాల చరిత్రను స్మరించుకుంటూ నేటితరం వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు, యువకులు దేశానికి, గ్రామానికి సమాజానికి సేవాచెయాలనీ, అది మనందరి కర్తవ్వమని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పంజాల తిరుపతి మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యా యులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు,యువత పాల్గొన్నారు.


## ఉర్దూ మీడియం స్కూల్‌లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి, ఆగస్ట్ 15 :** ఇదరా తలీం ఉల్ కురాన్ ఉర్దూ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు స్కూల్ ప్రిన్సిపాల్ అబ్బు బక్కర్ సిద్ధికి మాట్లాడుతూ టీచర్స్ మరియు విద్యార్థులు అందరూ కలిసి త్రీవర్ణ పతా కాన్ని ఎగరవేశారు. ఈ స్వా తంత్రం లో ఎందరో మహానీయులు ప్రాణ త్యాగాలు చేసి భారతదేశానికి స్వతంత్రానికి సంపాదించినారు వారందరికీ ప్రాణత్యాగ ఫలితామే శుక్రవారం రోజు స్వా తంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో టీచర్స్. విద్యార్థులు పాల్గొన్నారు.

## వాడ వాడల రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

### -ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 15 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో శు క్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భం గా జిల్లా కలెక్టరేట్లో, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో,జిల్లాపరిషత్ కార్యాల యంలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్,ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ స్పందన,డిఎస్పీ కార్యాల యంలో డిఎస్పీ రఘుచందర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్రావు, టౌవ్ పోలీస్ స్టేషన్లో సీఐ కరుణాకర్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మల్లేష్, రూరల్ పోలీస్ స్టేషన్లో సీఐ సుధాకర్, ఇందిరాభవన్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ కుమార్, వెజిటేబుల్, ఫ్రూట్స్ మర్చంట్స్ అసోసియేషన్ కార్యాల యంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి,పలు కుల సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



# దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో సంఘ్ పరివార్ అడ్రస్ ఎక్కడ..?

**-దేశ పౌరులకు రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను బిజెపి కాలరాస్తోంది**

**-స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్**

**చురకలు ప్రతినిధి,కరీంనగర్, ఆగస్టు 15 :** దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ అడ్రస్ ఎక్కడ కూడా కనిపించదని, బిజెపి నేతలు ప్రస్తుత పరిస్థితుల్లో తిరంగా ర్యాలీలతో, మహనీయుల విగ్రహాల శుద్ధి పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తూ దేశభక్తిని ప్రదర్శించడం శోచనీయమని, దేశానికి స్వాతంత్రం సిద్ధించి 79సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ దేశంలో పేదల



బ్రతుకులు మారలేదని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ విమర్శించారు. శుక్రవారం నగరంలోని ఎంఐఎం కార్యాలయం దారుస్సలామ్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ దారుస్సలాంలో జాతీయ జెండా ఆవిష్కరించి,జాతీయ గీతం ఆలపించి, స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం నాగపూర్‌లో ఎప్పుడు జాతీయ జెండా ఎగురవేయలేదని, ఎంఐఎం పార్టీ దేశంలో విస్తృతంగా బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ నేతృత్వంలో బలోపేతం అవుతున్న పరిస్థితిని చూసి ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేశారని వ్యాఖ్యానించారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతోమంది ముస్లింలు తమ ప్రాణాలను ఎదురొడ్డి పోరాడి అమరులయ్యారని చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్,మౌలానా అబుల్ కలాం ఆజాద్ వంటి మహనీయులు రూపొందించిన రాజ్యాంగాన్ని పరిగణలోకి తీసుకోకుండా బీజేపీ ప్రభుత్వం.. సంఘ్ పరివార్ తన సొంత ఎజెండాగా మార్చే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. అమరుల త్యాగాల ఫలితంగా సిద్ధించినటువంటి స్వాతంత్రాన్ని,దేశ ప్రజలకు రాజ్యాంగ హక్కులు కల్పించినటువంటి గణతంత్ర్యాన్ని బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. బీహార్ లో ఓటర్లను తొలగించి దొడ్డిదారిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలవాలని చూస్తుందని, బిజెపి ఐడియాలజీ దేశానికి ప్రమాదకర మన్నారు. నేటికి దళితులు, ముస్లింలు దేశంలో స్వేచ్ఛ వాయువులు పీల్చు కోలేకపోతున్నారని దుయ్యబట్టారు. దేశంలో దళిత, ముస్లింలపై సాంస్కృతిక దాడి జరుగుతోందని, బిజెపి, సంఘ్ పరివార్ కుట్రలను, ముక్తకంఠంతో ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, జాయింట్ సెక్రటరీ హాఫీజ్ మొయిజుద్దీన్ ఖాద్రి, ఆతిన, ఖమరొద్దీన్, ఖాజా, కోశాధికారి ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్లు ఫిరోజ్ అఖిల్, శర్ఫుద్దీన్,నాయకులు అలిబాబా, అజర్, మాజిద్ హుస్సేన్, ఫసియుద్దీన్ ఖాలీద్, మజహరొద్దీన్, వాజిద్, సాజిద్, తాజ్, కాజమ్‌ఖాన్,సలీమ్ పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట మండలంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 15 :** ఎల్లారెడ్డిపేట మండలంలో 79 వ పందలగస్టు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. బొప్పాపూర్ మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేరా బేగం గౌస్, ఎల్లారెడ్డిపేట తహసిల్దార్ కార్యాలయం పై తహసిల్దార్ సుజాత ఎంపీడీవో కార్యాలయం పై ఎంపీడీవో సత్తయ్య,ఎంఈఓ కార్యాలయం పై ఎంఈఓ కృష్ణహరి,వ్యవసాయ కార్యాలయం ఎదుట మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్, పోలీస్ స్టేషన్ ఆవరణలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, లయన్స్ క్లబ్బు ఎదుట లయన్స్ క్లబ్ అధ్యక్షులు శంకర్, సెస్ కార్యాలయం ఎదుట సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి,డబల్ బెడ్ రూమ్‌ల వద్ద మాజీ సర్పంచ్ నేవూరి



వెంకట్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి కార్యాలయం ఎదుట మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్ రావు, సింగిల్ విండో కార్యాలయం ఎదుట సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, అంబేద్కర్ నగర్‌లో అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కర్రోళ్ల ఎల్లయ్య,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మనోహర చారి, విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో కరస్పాండెంట్ ఎండి లతీఫ్, శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో కరస్పాండెంట్ రాజిరెడ్డి,తన కంపెనీ ఎదుట ప్రముఖ కాంట్రాక్టర్ అజిత్ బాయి, రేపా మండల కార్యాలయం ఎదుట రేపా అధ్యక్షులు మేతే దేవారెడ్డిలు జాతీయ జెండాలను ఎగురవేశారు, పంద్రాగస్టు సందర్భంగా వివిధ పాఠశాలలో విద్యార్థులకు సంస్కృతిక కార్యక్రమాలు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపు పొందిన విజేతులకు బహుమతులు ప్రధానం చేశారు,పంద్రాగస్టు వేడుకల సందర్భంగా విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థుల వేషధారణ ప్రదర్శనలు గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మటి నరసయ్య. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్. కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి.సంతోష్ గౌడ్. పందిర్ల శ్రీనివాస్ గౌడ్, మేండే శ్రీనివాస్ యాదవ్, అంతేర్పుల గోపాల్. గుర్రపు రాములు మిరియాల్కర్ చందు రాజేష్ మూర్తి వెంకటేష్. గుళ్ళపల్లి లక్ష్మారెడ్డి, రఫిక్ బుచ్చ గౌడ్ గంట లక్ష్మి మమత కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధులు బీపేట రాజకుమార్ , ఇలియాస్‌బాబాతదితరులు పాల్గొన్నారు,

# ఎందరో అమరవీరుల త్యాగఫలమే స్వాతంత్ర దినోత్సవం

**-టీయూడబ్ల్యూజే(ఐజేయు) అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మమ్మద్ అజీమ్**

**చురకలుప్రతినిధి,మెట్ పల్లి , ఆగస్ట్ 15 :** ఎందరో అమరవీరుల త్యాగఫలమే స్వాతంత్ర దినోత్సవం అని టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రెస్ క్లబ్ మెట్ పల్లి అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్,మహ్మద్ అజీమ్‌లు అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా టి యు డబ్ల్యు జే (ఐజేయూ) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షులు బూరం సంజీవ్ జాతీయ పతాక ఆవిష్కరణ చేసినారు అనంతరం అధ్యక్షులు బూరం సంజీవ్,మమ్మద్ అజీమ్‌లు మాట్లాడుతూ ఆంగ్లేయులతో పోరాటం చేసి ఎందరో మహానుభావులు వారి ప్రాణాలు సైతం త్యాగం చేసి భారత దేశానికి స్వాతంత్రాన్ని సంపాదించినారు వారందరి ప్రాణ త్యాగ ఫలితమే ఈరోజు మనం స్వాతంత్ర దినోత్సవ వేడుకల్ని ఘనంగా జరుపుకోవడానికి మనం స్వతంత్రులుగా జీవించడానికి కారణం అని అన్నారు. గౌరవ అధ్యక్షుడు మాసుల ప్రవీణ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ పాషా, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్



సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్,రఫీఉల్లా,సోహెల్,హైమద్, ముత్యాల రమేష్,బాసెట్టిహరీష్, విజయ సాగర్,మహమ్మద్ అఫ్రోజ్,మాజీ అధ్యక్షుడుఆగసురేష్ సభ్యులు బొల్లం రాజు, ఆదిల్ పాషా,రమణ ఏసమేని గణేష్, ఎండి అభిద్,సషీ,రాజశేఖర్ , అమ్ముల ప్రవీణ్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ చెట్‌పల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విశేష సేవలందించిన పోలీస్‌లకు ప్రతిస్టాత్మకమైన సేవ పతకాలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 15 :** పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతిస్టాత్మకమైన పోలీస్ సేవ పతకాలకు ఎంపిక అయన జిల్లా పోలీస్ అధికారులను ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు అది శ్రీనివాస్ పంద్రాగస్టు సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే లతో కలిసి అందజేశారు. సేవ పథకాలను 1. ఎల్ .యాదగిరి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ,రాజన్న సిరిసిల్ల. 2.సత్యనారాయణ ఏ ఆర్ ఎస్ ఐ డి ఎ ఆర్ రాజన్న సిరిసిల్ల జిల్లా. 3.రవీందర్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్, బోయినపల్లి పోలీస్ స్టేషన్, 4.శ్రీనివాస్,రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్, డి ఏ ఆర్,5.సాయి మహేష్, కానిస్టేబుల్, ,6.రవి ఏ ఆర్ ఎస్ ఐ , డి ఎ ఆర్. 7.బాలు, హెడ్ కానిస్టేబుల్,డి ఎ ఆర్ . 8.రవీందర్, హెడ్ కానిస్టేబుల్,డిఎఆర్,9.రాజేంద్రప్రసాద్, హెడ్ కానిస్టేబుల్,డి ఎ ఆర్,10.సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ ,ఈల్లంతకుంట,11.ప్రకాష్ ,హెడ్ కానిస్టేబుల్ బోయినపల్లి అందుకున్నారు.

## నగరంలో పలుచోట్ల జాతీయ జెండా ఆవిష్కరించిన గులాం అహ్మద్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 15 :** ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ నగరంలో పంద్రాగస్టు పురస్కరించుకొని శుక్రవారం పలుచోట్ల జాతీయ జెండాను ఆవిష్కరించారు. భగత్ నగర్ ఐపీఎస్ స్కూల్,ఖాన్ పుర అబూ బకర్ మదర్సా,సలఫీ నగర్ బొమ్మకల్ 34వ డివిజన్ ఎంఐఎం కార్యాలయంలో,హుస్సేనీపుర మహమూదీయా మస్జిద్ ప్రాంతంలో, చింతకుంట అబూ హురేరా మదర్సాలో, ముకరం పుర జాఫ్రీ మస్జిద్ ఏరియాలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పలు మదర్సాలలో, స్కూల్లలో విద్యార్థులు గులాం అహ్మద్ కు ఘన స్వాగతం పలికారు. చిన్నారులకు ఆత్మీయంగా స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 34 డివిజన్లో ఎంఐఎం పార్టీ గుర్తింపు చిహ్నమైన గాలిపటాలను చిన్నారులకు పంపిణీ చేశారు.

## రిషి కిడ్స్ హెూంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 15 :** నగరంలోని పాత బజార్ ప్రాంతంలో గల రిషి కిడ్స్ హెూమ్ లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. విద్యాసంస్థల ఆవరణలను త్రివర్ణ రంగులతో అందంగా ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా రిషి కిడ్స్ హెూమ్ కరస్పాండెంట్ కామారపు కౌశల్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించగా,పలువురు విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈవేడుకల్లో ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మహాత్మా గాంధీ, నెహ్రూ,సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్,ఇండియన్ ఆర్మీ,పోలీస్, ఝాన్సీ రాణి,రుద్రమదేవి, భరతమాత, తదితర వేషధారణలతో హాజరై ఆకట్టుకున్నారు.

# హుజురాబాద్‌లో.. మువ్వన్నెల జెండా రెపరెపలు



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 15 :** హుజురాబాద్ పట్టణంతో పాటు డివిజన్లోని అన్ని గ్రామాల్లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం వాడవాడలా ఘనంగా జరిగాయి. జాతీయ జెండాలను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. జాతీయ గీతాన్ని ఆలపించారు. హుజరాబాద్ కోర్టు, ఆర్డీవో ఎమ్మార్వో కార్యాలయాలు, ఏసిపి, టౌన్ సిఐ, రూరల్ సీఐ, ఫైర్ స్టేషన్, మార్కెట్ కమిటీ, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ, మునిసిపల్, లేబర్, ఎం వి ఐ, ఎలక్ట్రిసిటీ డి ఈ, ఎస్సారెస్పీ, సబ్ ట్రెజరీ, వాణిజ్య పన్నుల, నీటిపారుదల డివిజనల్ ఇంజనీర్, పోస్ట్ ఆఫీస్, సింగిల్ విండో, ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి, ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాల లలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి.అలాగే సింగాపురం కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల, హుజురాబాద్ క్లబ్, ప్రెస్ క్లబ్, వివిధ స్వచ్ఛంద సంస్థలు,కార్మిక యూనియన్లు స్వాతంత్ర దినోత్సవాన్ని నిర్వహించాయి. ఆయా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో, రెసిడెన్షియల్ పాఠశాలలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పలుచోట్ల విద్యార్థులు ఆకట్టుకునే స్వాతంత్రోద్యమ నాయకుల వేషధారణలతో ర్యాలీలు నిర్వహించి ఆకట్టుకున్నారు. ఆయా విద్యాసంస్థల్లో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

**స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కౌశిక్, ప్రణవ్ సందడి**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కౌశిక్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే ప్రణవ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎత్తి జాతీయ గీతం ఆలపించారు. వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

# ప్రోత్సాహక బహుమతి అనేది ఉత్తేజాన్నిస్తుంది

**-మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 15 :** ఇటీవల పదవ తరగతి పరీక్షల ఫలితాలలో కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలు 500 పైగా మార్కులు సాధించడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు వారిని సౌమిత్రి తిరుమలాచారి వారి తండ్రి సౌమిత్రి నారాయణ చార్యులు స్మారకార్థం మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి గారి చేతుల మీదుగా నగదు ప్రోత్సాహక బహుమతులు మొదటి ర్యాంక్ వీ రిషిత (547)కు 5000, రెండవ ర్యాంక్ ఏం ప్రత్యూష (546)కు 3000,మూడవ ర్యాంక్ జె తేజస్విని(505)కు 2000 చొప్పున అందించడం జరిగింది మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వనజ గారు మొదటి ర్యాంక్ వీ రిషితకు 5000, రెండవ ర్యాంక్ ఏం ప్రత్యూషకు 5000నగదు అందజేయడం జరిగింది.అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు ఇచ్చే ప్రోత్సాహ బహుమతి అనేది వారికి ఉత్తేజాన్ని ఇస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ,వీరిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.కష్టపడితే ఏదైనా సాధించ వచ్చు అనేది మీరు వీరిని చూస్తే అర్థమవుతుంది, తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకొని ప్రతిభను కనబరిచి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సాధించడం గర్వకారణం అని అలాగే ప్రభుత్వ పాఠశాలలో కూడా అన్ని రకాల వసతులు కల్పించి మంచి బోధనను అందించడం జరుగుతుందని ప్రజలు అపోహలు వీడి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరుకుంటు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొట్టే సందీప్,మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, గ్రామ మాజీ సర్పంచులు దేవరామస్వామి, బూరుగు శంకర్ గౌడ్ మరియు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కొలిపాక సారయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్, పాఠశాల సిబ్బంది పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఆగష్టు (15) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోధుర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా, యామాపూర్, ఫకిర్ కోండాపుర్ ,వేములకుర్తి, భర్తీ పూర్ మూలరాంపూర్ ,ఎర్దండి,కోమటి కొండాపూర్, కేశాపూర్,కోజన్ కొత్తూరు, ఇబ్రహీంపట్నం, డబ్బా అమ్మకపేట్,వర్షకోండ,ఎర్రపుర్ గ్రామాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్ కార్యాలయంలో తాహసిల్దార్ వరప్రసాద్,వ్యవసాయ కేంద్రం లో మండల వ్యవసాయ అధికారి అకు రాజ్ కుమార్, మండల పరిషత్ కార్యలయం లో మండలపంచాయతీ అదికారి మహమ్మద్ సలిం, ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హరీష్, పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ అనిల్, విద్యుత్ ఉప కేంద్రంలో ఏఈ సతీష్,యామపుర్, ఇబ్రహింపట్నం, తిమ్మపుర్ గ్రామాలలోని సహకార సంఘాలలో సహకార సంఘం చైర్మన్ లు అంకతి రాజన్న ,బద్దం గోపి,బస శ్రావణ్ లు,గ్రామ పంచాయతీ కార్యలయలలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో కళాశాల కరస్పాండెంట్లు,ప్రదానోపాధ్యాయులు గ్రామాలలోని కుల సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో పలుకూడాలలో జాతీయ జెండాలను ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించి జెండా కు వందనం చేశారు. అనంతరం పలు పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సిబ్బంది పనితీరుకు ప్రశంసలు

**-ఆగష్టు 15 సందర్భంగా ఎస్ఈ ప్రశంసపత్రాల ప్రదానం**






**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఆగస్ట్ 15 :** జగిత్యాల జిల్లా మెట్ పల్లి డివిజన్ విధ్యుత్ సిబ్బంది పనితీరు పట్ల అగష్టు 15 సందర్భంగా 79వ స్వాతంత్ర దినోత్సవం పురసరించుకోని గురువారం జెండా అవిష్కరణ అనం తరం.జగిత్యాల జిల్లా కేంద్రంలో విధ్యుత్ శాఖ జిల్లా అదికారి సుదర్శనం సిబ్బంది పనితీరు కు,డివిజన్ అదికారి మదుసుధన్ సమక్షంలో ప్రశంస పత్రాలు అందజేశారు.జెఎఓ కరీముద్దీన్ రాజశేఖర్, సినియర్ అసిస్టెంట్ అజిజ్ ఖాన్,జునియర్ అసిస్టెంట్ మౌనిక, రాజశేఖర్,లైన్ ఇన్స్పెక్టర్ యూసుఫ్ హుస్సేన్ ,లైన్ మెన్ మునుగురి లక్ష్మణ్ ,అకుల మెగిలయ్య,జి రాము,అవదుత సురేష్, అంజని ప్రసాద్ మామిడి రమేష్, అసిస్టెంట్ లైన్ మెన్ ఎస్కిల మహేష్,టి.రాజేంద్రప్రసాద్ జి రమేష్ రాకేష్ క్రాంతి ఎ.రాజేంద్రప్రసాద్ , నవీన్ ఆర్టిజన్ సుధర్శన్,జె.నవిన్,అన్ మ్యాడ్ గడ్డము రాజన్న, రాకేష్, ఇ.రంజిత్,పి.రాజశేఖర్, వి. రాజశేఖర్, గంగారెడ్డి రాము,ఆర్టిజన్ మహమ్మద్ సాజిద్ , జి. బి శరణ్య లకు ప్రశంస ప్రతలను అందచేసి అభినందించారు. ఈసందర్భంగా 1104 యూనియన్ నాయకులు వేణుగోపాలరావు, సురేష్, రవీందర్, శ్యామ్ ,మల్లేష్ ,శంకర్ లు ప్రశంసలు సిబ్బంది పనితీరును మెరుగుపరుస్తుందని, ప్రశంస పత్రాలు పొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎల్ఎండి కానిస్టేబుల్‌కు ప్రశంస పత్రం అందజేత



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఆగస్టు 15 :** స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఈరోజు కరీంనగర్ లో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో విధి నిర్వహణలో ప్రతిభ చూపిన ఎల్ఎండీ కానిస్టేబుల్ నరేష్ కుమార్ కు మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్ పమేలాసపతి, సిపి గౌస్ ఆలం ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందనలు తెలియజేయడం జరిగింది.

# మొక్కలు నాటేందుకు అనువైన స్థలం గుర్తించాలి

**-ఇబ్రహింపట్నం ఎంపీడీఓ మహమ్మద్ సలిం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆగష్టు (15) :** మెక్కలు నాటేందుకు అనువైన స్దలం గుర్తించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం ఎంపీడీఓ మహమ్మద్ సలిం అన్నారు. శుక్రవారం ఉపాధి హామీ పథకం ద్వారా ఇబ్రహీంపట్నం మండలం గోధుర్ గ్రామపంచాయతీ పరిధిలో మొక్కలు నాటడానికి అనువైన స్థలాన్ని పరిశీలించి, వెంటనే పిచ్చి మొక్కలు లేకుండా చదును చేసుకుని మొక్కలు నాటుటకు ఏర్పాటు చెయ్యాలని ఉపాధి హామీ సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శి ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ కొమురయ్య పంచాయతీ కార్యదర్శి అర్షద్, టెక్నికల్ అసిస్టెంట్ లు వినోద్, గంగాధర్, యఫ్ ఎ వంశీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఆర్ఐగా రమేష్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (15) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న సామల్ల రమేష్ ను శుక్రవారం 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ,తెలంగాణ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ చేతుల మిదుగా ఉత్తమ అదికారి గా ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఉత్తమ అధికారిగా సేవలందించి ప్రశంస పత్రాలు అందుకోవడం పట్ల, రెవెన్యూ సిబ్బంది, పలువురు రమేష్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 15 :** తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్, పెన్షనర్స్ జగిత్యాల జిల్లా శాఖల ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా జరిపారు.జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆరుగురు వయో వృద్ధులకు వినికిడి యంత్రాలను హరి ఆశోక్ కుమార్ సంఘాల తరపున అందజేశారు అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర స్ఫూర్తితో సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ,టీ ఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి,ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఎం.డి.వకీల్,అర్బన్ తహశీల్దార్ అరుణ్,సీనియర్ సిటీజేన్స్ జిల్ల కోశాధికారి వేల్ముల ప్రకాష్ రావు,పి.సి.హన్మంత రెడ్డి, ఎం.డి.యాకూబ్, పూసాల ఆశోక్ రావు,గంగాధర్, నారాయణ, సంజీవ రావు,గంగ రెడ్డి,దుబ్బేష్,దిండిగాల విట్ఠల్, కిషన్,ప్రసాద్,సయ్యద్ యూసుఫ్, సత్యనారాయణ, జలజ,రాధ,జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

# దేశ సంపదను అదానీ,అంబానీలకు దోచిపెడుతున్న బీజేపీ

## -సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 15 :** భారతదేశ సంపదనంతా నాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు దోచుకుంటే నేడు దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి పాలకులు దేశ సంపదను ఆదానీ, అంబానీలకు కట్టబెడుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి ఆరోపించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించు కొని సీపీఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ వద్ద ఏర్పాటుచేసిన జాతీయ జెండాను సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఎగుర వేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటస్వామి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం కావాలని,బ్రిటిష్ పాలకులను గడగడలాడించి దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన అనేక పోరాటాలలో ఎంతోమంది అమర వీరులు తమ ప్రాణాలను సైతం పోగొట్టుకున్నారని వారి పోరాటాల ఫలితంగా 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 78 సంవత్సరాలు గడిచిపోయి 79 వ సంవత్సరంలోకి అడుగుడుతున్నప్పటికీ నేటికీ దేశంలో ఎంతోమంది పేదలకు కూడు,గుడ్డ,నీడ లేదని,పాలకులు మారిన పేదల బ్రతుకులు మారడం లేదని, ప్రజాస్వామ్య పద్ధతిలో పరి పాలన కొనసాగించాల్సిన బీజేపీ పాలకులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ,అడ్డదారిలో అధికారంలోకి వచ్చి కార్మికుల,కర్షకుల,శ్రమజీవుల శ్రమను దోచుకుంటూ భారతదేశ సంపదను ఆదానీ,అంబానీ లాంటి పెట్టుబడి దారులకు అప్పగిస్తుందని,మోడీ పరిపాలనలో కులాల మధ్య మతాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకుంటూ ప్రశ్నించే వారిని అణగదొక్కుతున్నారన్నారు. దేశం కోసం త్యాగాలు చేసిన అనేకమంది త్యాగదనుల ఆశయాలను లక్షయాలను నెరవేర్చాలంటే భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహించాలని వెంకటస్వామి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు,బూడిద సదాశివ, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,ఉమ్మెంతల రవీందర్ రెడ్డి,బ్రామండ్ల పెల్లి యుగేందర్,బోనగిరి మహేందర్, బీర్ల పద్మ, నాయకులు కసిబోజుల సంతోష్ చారి,హేమంత్ కుమార్,అంబ్రిష్, సందీప్ రెడ్డి,తిరుపతి రెడ్డి, సాంబయ్య, సదానందం, సంపత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రదానం



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఆగస్టు 15 :** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండలంలోని ఆత్మకూరు గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సర గాను చదువులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో పాటు,10వ తరగతి బోర్డు పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను అదే పాఠశాలలో విద్యని అభ్యసించిన పూర్వ విద్యార్థి ఏంసిఆర్ హాస్టల్స్ గ్రూప్ చైర్మన్ మాసం రాజశేఖర్ ప్రత్యేకంగా వారిని సన్మానించి నగదు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఇంకా ఉన్నత విజయాలను సాధించేందుకు ప్రోత్సహించడానికి రాబోయే సంవత్సరాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని కొనసాగించగా గ్రామీణ ప్రాంత విద్యా అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. గ్రామస్తులు,యువకులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు ఉత్తమ సేవ పురస్కారం



**చురకలు విలేకరి, వెల్గటూర్, ఆగస్టు 15 :** వెల్గటూర్ మండల తహసీల్దార్ రాంపెల్లి శేఖర్ ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికయ్యారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ లు ఆయనకు సేవా పురస్కారం అందించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తహసీల్దార్ ఆర్ శేఖర్ ను శాలువ తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఇటీవల మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించిన దొండ కృపాకార్ ను శాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ సందీప్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్, నాయకులు బందెల ఉదయ్ గౌడ్,గంద్ర శ్రీకాంత్ రావు,మెరుగు నరేష్ గౌడ్,గుమ్ముల వెంకటేష్, గిరిధర్,నరేష్, ఆర్ ఐ రాజేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా భరణి నక్షత్ర పూజలు



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 15 :** భరణి నక్షత్రం సందర్భంగా శుక్రవారం అనుభంద దేవాలయం అయిన శ్రీ యమధర్మరాజు వారి ఆలయంలో శ్రీ యమధర్మరాజు వారికి పురుషసూక్తం, శ్రీ లక్ష్మీ సూక్తం ,మన్య సూక్తంతో అభిషేకం ఆయుష్యహోమంతో ప్రత్యేక పూజలు హారతి మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ , వేద పండితులు బొజ్జా రమేష్ శర్మ ధర్మకర్తల మండలి సభ్యులు రాపర్తి సాయికిరణ్, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు నేరెళ్ల వంశీకృష్ణ , వొద్దిపర్తి కళ్యాణ్ కుమార్ అభిషేకం పురోహితులు బొజ్జ సంపత్ కుమార్, రాజగోపాల్,సిబ్బంది అర్చకులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన సుజిత్ రావు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,ఆగస్టు 15 :** 79 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మెట్ పల్లి పట్టణం దుబ్బవాడలో దేవి సేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను సుజిత్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోడిమ్యాల దీపక్ రాజ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ అమ్ముల పవన్, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,ఇబ్రహీంపట్నం మండల సేవాదళ్ అధ్యక్షులు గూడసొల్లు ముత్యం రెడ్డి,మెట్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ద్యావతి సుదర్శన్,దేవి సేన యూత్ సభ్యులు ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్,శ్రీలోక్,మజ్జు, మల్లేష్ ,శ్రీనాథ్,చింటూ,శ్రీకాంత్, జగదీష్,కల్లెడ గంగాధర్,యండి జాఫర్,మామిడి రాజశేఖర్ రెడ్డి,సింగరపు అశోక్,తోగిటి నాగరాజు,ఇప్పపెల్లి గణేష్,గోపిడి నరేష్,మొగిలి రాజేందర్,బైండ్ల శ్రీకాంత్,పిట్టల వెంకటేష్,ఎట్టెం మల్లేశ్, పరశురామ్,దాస్,కోరే రాజ్ కుమార్,శ్రీలోక్,రాకేష్, సమీర్ సర్కార్ దేవి సేన యూత్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగికి ప్రశంశా పత్రం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 15 :** జగిత్యాల ప్రభుత్వ క్షయవ్యాధి (టి బి) ఆసుపత్రిలో గతకొన్నేళ్లుగా ల్యాబ్ సూపర్వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న, వెల్గటూర్ మండల నివాసి బొమ్మలకుంట మన్మోహన్ ను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ చేతుల మీదు గాప్రశంసాపత్రంఅందుకున్నారు. 2019 ఫిబ్రవరి 23న పదవిలో చేరినప్పటి నుండి ల్యాబ్ పనులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని అధికారులు అభినందించారు. ప్రశంశా పత్రం అందుకున్న మన్మోహన్ ను తోటి సిబ్బందితోపాటు, మిత్రులు అభినందనలు తెలిపారు.

## ఉత్తమ ఉద్యోగిగా వెల్గటూర్ తహశీల్దార్



**చురకలు విలేఖరి,వెల్గటూర్,ఆగస్ట్ 15 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల తహశీల్దార్ శేఖర్ 2025 -26 సంవత్సరానికి గాను ఉత్తమ ఉద్యోగిగా ఎంపికయ్యి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి అడ్లూరి, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ చేతుల మీదుగా అవార్డుతోపాటు ప్రశంశా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వెల్గటూర్ పాత్రికేయులుఆయన ను శాలువాతో సన్మానించారు. తోటి రెవిన్యూ అధికారులు, పలువురు అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**చురకలు ప్రతినిధి,కోరుట్ల,ఆగస్టు 15 :** కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులను సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, పోటీలను నిర్వహించి, వాటిలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ప్రిన్సిపాల్ ఇమ్రాన్ ఖాన్, ఎస్ఎస్పిఒ గంగాప్రసాద్, అధ్యాపకులు నటరాజన్, హబీబ్, శ్రీనివాస్, సంజీవ్, సంబ్రమత్తం, శోభన్, డింగిరి ప్రశాంత్, సాధిక్ షేక్, ఫాతిమా, స్వరూప, సంధ్యతో పాటు భోధనేతర సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగికి ప్రశంసాపత్రం



**చురకలు విలేకరి, మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 15 :** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మెట్ పల్లి మండల పరిషత్ కార్యలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా విధులు నిర్వహి స్తున్న ఆత్మకూర్ గ్రామానికి చెందిన వేముల స్వామి ఉత్తమ ఉద్యోగిగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఉత్తమ సేవలు అందించి అవార్డు అందుకున్నందుకు గాను తోటి ఉద్యోగులు, మిత్రులు అభినందించారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 15 :** కోరుట్ల పట్టణ కేంద్రంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొత్త బస్టాండ్ వద్ద కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ 1857 సిపాయిల తిరుగుబాటు సందర్భంలో వీరోచితంగా పోరాడిన ఝాన్సీ లక్ష్మీబాయి మొదలు కొని వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలర్పించి స్వాతంత్ర్య జ్యోతిని వెలిగించారు స్వాతంత్ర్యం నా జన్మహక్కని చాటిన లోకమాన్య బాల గంగాధర్ తిలక్ శాంతి అహింసలతో స్వాతంత్ర్య పోరాటాన్ని శిఖరాగ్రానికి చేర్చిన మహాత్మాగాంధీ ఆజాద్ హింద్ ఫౌజ్ ను నడిపి సమరసేనానిగా నిలిచిన సుభాష్ చంద్రబోస్ చిరునవ్వుతో ఉరికంబమెక్కిన ధీరోదాత్తుడు భగత్ సింగ్ వంటి ఎందరో మహనీయుల త్యాగఫలం నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని, స్వాతంత్ర్య పోరాటంలోనూ నవభారత నిర్మాణంలోనూ మహోన్నతమైన పాత్ర పోషించిన తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్, మహోన్నత తాత్వికుడు సంస్కర్త భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహానుభావుల సేవలు చిరస్మరణీయమని జువ్వాడి నర్సింగరావు అన్నారు. ప్రజా సంక్షేమం ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అన్నారు భారతదేశ సహజీవన సౌభ్రాతృత్వ విలువల పరిరక్షణ కోసం మనం మరొక్కసారి ప్రతినబూనుదామని, స్వాతంత్ర్య ఉద్యమ ఆశయాలను కాపాడుకోవడం కోసం కలిసికట్టుగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో ముందుకు పోదామని, ఆశాభావం వ్యక్తం చేశారు కొందరు మత చిచ్చురేపి ఇంకా రేపాలనీ శాంతిని సామరస్య వాతావరణాన్ని దెబ్బతీయాలనీ తద్వారా అభివృద్ధిని ఆటంకపరచాలనీ విచ్ఛిన్నకర శక్తులు ప్రయత్నిస్తున్నాయని, దీన్ని మేధావి లోకం యువకులు విద్యార్థులు ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండి ఈ శక్తుల కుట్రలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావు లు పట్టణంలోని పలు ప్రధాన కూడళ్ళు వివిధ సంఘాలు యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరణ చేపట్టారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల పట్టణ మండల నాయకులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 15 : కోరుట్ల పట్టణంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. వివిధ ప్రభుత్వ, రాజకీయ, సామాజిక సంస్థల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్బంగా కోరుట్ల రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డిఓ జివాకర్ రెడ్డి,తహసిల్ కార్యాలయంలో తహసిల్దార్ కృష్ణ చైతన్య,పోలీస్ స్టేషన్ లో సిఐ సురేష్ బాబు,మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గుండా రవీందర్ గౌడ్,ఎంఈఓ కార్యాలయంలో విద్యాధికారి గంగుల నరేష్,టీయూవ్ (ఐజెయూ) ప్రెస్ క్లబ్ - కోరుట్ల ప్రెస్ క్లబ్ లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, ఎంపీడీవో కార్యాలయంలో అధికారి రామకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జగిత్యాల జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఇమ్రాన్ ఖాన్ వివిధ కుల, యువజన సంఘాలు, మస్జిద్ కమిటీల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు సత్యం, అహింస, త్యాగం, ఏకతా సిద్ధాంతాలను ఆయుధాలుగా ఎత్తుకొని పోరాడారని, ఆ త్యాగఫలమే మనకు లభించిన స్వాతంత్ర్యం అని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం కాపాడే బాధ్యత ప్రతి పౌరుడిదని, దానిని సుస్థిరం చేసేందుకు కృషి చేయాలని, స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలు, కళాశాలల్లో దేశభక్తి గీతాలు, జాతీయ ఐక్యత, సామాజిక చైతన్యం పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

# పేద ప్రజలకు అండ సాన రామకృష్ణారెడ్డి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 15 :** ప్రియ ప్రజలకు అండ సాన రామకృష్ణారెడ్డి అని పలువురు వక్తలు వ్యాఖ్యానించారు.సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు మరియు లయన్స్ క్లబ్ కమాన్ పూర్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి 69వ జన్మదినం పురస్కరించుకుని, సదాశయ ఫౌండేషన్ మరియు లయన్స్ క్లబ్ కమాన్ పూర్ ఆధ్వర్యంలో,జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శ నగర్ లో గల సానా గార్డెన్లో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లయన్స్ క్లబ్ కమాన్ పూర్ సెక్రటరీ లయన్ నల్లవల్లి శంకర్ అధ్యక్షతన నిర్వహించగా,సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రవణ్ కుమార్, ముఖ్య సలహాదారులు రమేష్ మాట్లాడుతూ, ఫౌండేషన్ ఆవిర్భవించిన నాటి నుండి వారు గౌరవ అధ్యక్షులుగా ఉంటూ సంస్థ ఆశయాలయిన అవయవ శరీర నేత్ర దానాలు , సామాజిక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటున్న మంచి మనసున్న వారు రెడ్డినీ అన్నారు. వారు గత మూడు సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ అధ్యక్షులుగా ఉంటూ సదాశయ ఫౌండేషన్ తో కలిసి సంయుక్తంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం వల్ల,ఈ సంవత్సరం అవయవ దానంలో తెలంగాణ రాష్ట్ర జీవన్ దాన్ సంస్థ ప్రథమ స్థానం సాధించడం అందరికి గర్వకారణమని అన్నారు.రెడ్డి గారి జన్మదినం సందర్భంగా ప్లాస్టిక్ రహిత చేతి సంచులను వచ్చిన వారందరికి ఉచితంగా పంచినారు.ఈ సంధర్భంగా సానా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు వాడకుండా ఈ చేతి సంచులు వాడి పర్యావరణాన్ని రక్షించాలని పిలుపు నిచ్చారు.లయన్స్. క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ ఆధ్వర్యంలో వివిధ రకాల సామాజిక సేవా



కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించడం మూలంగా రామకృష్ణారెడ్డి గారిని వరుసగా మూడోసారి అధ్యక్ష పదవి వరించిందని,ఆయన పేదప్రజల ఆశాజ్యోతి,మానవత్వంగల సేవా మూర్తి అని లయన్ జబ్బార్ ఖాన్, భాస్కర్ రావు,రాజేందర్, రామస్వామి డాక్టర్ శ్రీనివాస్ ప్రశంసించారు .ఈ కార్యక్రమంలో, జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు,జిల్లా అధ్యక్షురాలు కవిత, జిల్లా సలహా దారులు లగిచెట్టి చంద్రమౌళి,కాలనీ అధ్యక్షులు అనంతరాములు , పాలకుర్తి మండల అధ్యక్షులు పృథ్వీరాజ్,కొండా సమ్మయ్య,క్యాతం మల్లేశం,మేరుగు దేవకి, నర్సింహాచారి దంపతులు, శ్రీకృష్ణ. రామన్న, సమ్మయ్య ,కనకయ్య సత్యసాయి సేవా సమితి సభ్యులు బుగ్గాజి, లక్ష్మి నారాయణ,హర్షిత్ రెడ్డి, లక్ష్మణ్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు చేపపిల్లలకు బదులుగా
# నగదు సాయం అందించాలి

### -సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల ఆగస్టు 15 :** రాష్ట్రంలో మత్స్యకారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఉచితంగా ప్రతి ఏడాది చేపపిల్లలను పంపిణీ చేస్తుండగా, ఈ ఏడాది చేపపిల్లలకు బదులుగా వాటి విలువను నగదు రూపకంగా అందించాలని మాజీ మంత్రి జీవన్రెడ్డి శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో చెరువుల్లో చేపపిల్లల పంపిణీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ప్రత్యక్షంగా చేపపిల్లల పంపిణీకి బదులుగా వాటి విలువకు అనుగుణంగా చెరువు విస్తీర్ణతను పరిగణనలోకి తీసుకొని మత్స్యకార పారిశ్రామిక సహకార సంఘాలకు నగదు రూపకంగా గ్రాంట్స్ విడుదల చేస్తే ఏవిధమైనా అవకతవకలకు అవకాశం లేకుండా మధ్య దళారుల వ్యవస్థ జోక్యాన్ని నిలువరించే విధంగా మత్స్యశాఖ ఆధ్వర్యంలో మత్స్యకార పారిశ్రామిక సహకార సంఘాలకు నిధులు సమకూర్చితే ప్రభుత్వం ఆశించిన ఫలాలు పొందవచ్చని, ఈవిషయమై సీఎం రేవంత్ రెడ్డి స్పందించి నిర్ణయం తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

## హుజురాబాద్‌లో ప్రణవ్ జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 15 :** హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ జన్మదిన వేడుకలు శుక్రవారం జరిగాయి. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రణవ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు. హుజురాబాద్ లో ప్రణవ్ ఆయన అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఆగస్టు 15 :** కొడిమ్యాల మండల కేంద్రంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో కిరణ్ కుమార్,ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి స్వరూప్ రాజ్,మండల సమాఖ్య కార్యాలయం అధికారి, వ్యవసాయ కార్యాలయం అధికారి పర్ల పెల్లి జ్యోతి, ఎంఈఓ కార్యాలయంలో మండల విద్యాధికారి శ్రీనివాస్,పోలీస్ స్టేషన్లో ఎస్ఈ సందీప్ కుమార్, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ నరేష్, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో డాక్టర్ అనిత రెడ్డి, ప్రాథమిక ప్రభుత్వ పశు వైద్యశాలలో డాక్టర్ రాకేష్, ఐకేపీ లో శ్రీ దుర్గ మండల సమక్య అధ్యక్షురాలు పద్మ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ వేణు. జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ లావణ్య మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్, వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## వెల్గటూర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 15 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జాతీయ పతాకం ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లో తహశీల్దార్,ఎంపీడీఓ,విద్యా వనరుల కేంద్రం, పోలీస్ స్టేషన్, ఏఎంసి, ఏ ఓ, పిఏసిఎస్ తదిత ర ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠ శాలలు, గ్రామపంచాయితీలు, వివిధ రాజకీయ పార్టీలు జాతీ య పతాకాన్ని ఎగురవేశారు. వివిధ పాఠశాలలవిద్యార్థులు ప్రభాతబేరిలో చేసిన సాంస్కృ తిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమం లో అధికారులు, ప్రజాప్రతినిధు లు, నాయకులు, యువత పాల్గొన్నారు.